# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 | సంచిక : 1 | పేజీలు : 4+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | శుక్రవారం 6 సెప్టెంబర్ 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda







## రాష్ట్రంలో 27,862 విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా

- తమ ప్రభుత్వం గురువులకు ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్న భట్టివిక్రమార్క
- మన విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉందన్న ఉపముఖ్యమంత్రి
- అందుకే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి

వివరాలు 2లో..



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలోని మొత్తం 27,862 ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గురువులకు తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా


# గ్లోబల్ హబ్ గా ఏఐ సిటీ.. ముచ్చర్లలో 200 ఎకరాల్లో ఏర్పాటు చేస్తం



- ముచ్చర్లలో 200 ఎకరాల్లో ఏర్పాటు చేస్తం
- ప్రతి ఇన్నోవేషన్ ప్రపంచానికి ఉపయోగపడాలి
- 25 అంశాలతో రోడ్ మ్యాప్ విడుదల చేసిన సీఎం
- హెచ్ఐసీసీలో ఏఐ గ్లోబల్ సమిట్ ప్రారంభం
- రెండు వేల మందికి పైగా నిపుణులు హాజరు

**హైదరాబాద్ పెన్ పవర్:**ముచ్చర్ల ఫోర్త్ సిటీలో 200 ఎకరాల విస్తీర్ణం లో ఏఐ సిటీని ఏర్పాటు చేయబో తున్నామని, దానిని గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. హైటెక్స్ లో ఏఐ గ్లోబల్ సమిట్ ను సీఎం ప్రారంభించారు. ఈ సదస్సుకు వివిధ దేశాలకు చెందిన సుమారు రెండు వేల మంది ఏఐ నిపుణులు హాజరయ్యారు. సీఎం మాట్లాడు తూ.. ప్రతి ఇన్నోవేషన్ ప్రపంచా నికి ఉపయోగపడాలని ఆకాంక్షిం చారు. రైల్ ఇంజిన్, ఫొటో కెమెరా మొదలు కొని ఏఐ దాకా వచ్చా మని అన్నారు. క్రమంగా టెక్నాలజీ పెరుగుతోందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ లో అవకాశాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం ఇస్తున్నామని, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణలో ఏఐ విస్తరణకు మంచి అవకాశాలున్నాయని అన్నారు. అత్యాధునిక వసతులతో ఏఐ సిటీని నిర్మించబోతున్నామని వివరించారు. అన్ని ప్రభుత్వశా ఖల్లో ఏఐని వినియోగిస్తామని వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ కృత్రిమ మేధ అనే థీమ్ తో ముందుకు వెళ్తామని అన్నారు. ఏఐ టెక్నాలజీని మిస్ యూజ్ చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

## మళ్లీ షురూ.. హైదరాబాద్‌లో భారీ వర్షం..



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్‌సిటీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి మబ్బులతో ఉన్న ఆకాశం ఉన్నట్టుండి గర్జించింది. గురువారం ( సెప్టెంబర్5, 2024) సాయంత్రం హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బషీర్ బాగ్, నారాయణగూడ, అబిడ్స్, కోఠి ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఎల్బీ నగర్,వనస్థలి పురం,హయత్ నగర్,నాగోల్

వివరాలు 2లో..

## అర్హత కలిగిన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి




- జనవరి 1 నాటికి పద్దెనిమిదేళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచన
- అగస్ట్ 20న ప్రారంభమైన ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడి
- అక్టోబర్ 29 నాటికి డ్రాఫ్టును ప్రకటిస్తామన్న ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి

వివరాలు 2లో..

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వైరల్ ఫీవర్..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైరల్ ఫీవర్ తో ఇబ్బందిపడు తు న్నారు. జ్వరం, తీవ్రమైనదగ్గుతో బాధపడుతు న్నారు. ప్రస్తుతం పవన్ డాక్టర్ల సూచనలు తీసుకుంటున్నారు. పవన్ కుటుంబ సభ్యులు కూడా వైరల్ ఫీవర్ తో బాధపడుతు న్నారు.అస్వస్థతతో ఉన్నప్పటికీ బీ సెప్టెంబర్ 5న ఉదయం తన నివాసంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్ అధికారులతో సమావేశమ య్యారు పవన్. వరద పరిస్థితిపై

వివరాలు 2లో..

## నేనూ ఆదివాసీ బిడ్డనే! దోషులకు కఠిన శిక్ష పడేలా చూస్తాం



- మహిళా మంత్రిగా నాపైనే బాధ్యత ఎక్కువ
- నిందితుడిపై అట్రాసిటీ కేసు పెట్టి అరెస్ట్ చేశాం
- తక్షణ సాయం కింద రూ. లక్ష ఇస్తే తప్పు పడతారా?
- మహిళ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్ పెన్ పవర్:** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆటోడ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆదివాసీ మహిళ కేసులో దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని మహిళ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. కాగా విపక్ష నేతల విమర్శలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఆదివాసీ ఆడబిడ్డనేనని,

వివరాలు 2లో..

## ప్రభుత్వం నా ఫోన్‌ను ట్యాప్ చేస్తోంది

- ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఫోన్లను ప్రభుత్వం ట్యాప్ చేస్తుందని ఆరోపణ
- రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శ
- తెలంగాణలో 40 శాతం మంది రైతులకే రుణమాఫీ జరిగిందన్న ఎమ్మెల్యే



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ప్రభుత్వం తన ఫోన్‌ను ట్యాప్ చేస్తోందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఫోన్‌ను ప్రభుత్వం ట్యాపింగ్ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రుణమాఫీ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణలో కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. అదీ ఏకకాలంలో జరగలేదన్నారు. తన నియోజకవర్గంలో ఓడిపోయిన వారు చెక్కులు పంచుతుండటం

వివరాలు 2లో..

## మరికొన్ని రోజులు జైల్లోనే కేజ్రీవాల్...

- బెయిల్ పిటిషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వ్
- ఇరువైపుల వాదనలు విన్న సుప్రీంకోర్టు
- ఈ నెల 10న తీర్పును వెలువరిస్తానని వెల్లడి
- కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీ సెప్టెంబర్ 11 వరకు పొడిగింపు

వివరాలు 2లో..





## అదానితో నో అగ్రిమెంట్!..

ఓల్డ్ సిటీలో కరెంటు బిల్లుల వసూలుపై ఎలాంటి ఒప్పందం జరగలే



- ఎంవోయూపై సంతకాలు చేయలేదు
- ఆర్టీఐ దరఖాస్తుకు సర్కారు సమాధానం
- ఆగస్టు 7న ఆన్సర్ ఇచ్చిన ప్రభుత్వం

**హైదరాబాద్ పెన్ పవర్:** పాతబస్తీలో విద్యుత్ బిల్లుల వసూలును అదాని సంస్థకు అప్పగించినట్టు జరుగుతున్న ప్రచారం తప్పని తేలింది. ఈ విషయాన్ని స్వయంగా తెలంగాణ దక్షిణ మండల విద్యుత్ పంపిణీ సంస్థ(టీఎస్

వివరాలు 2లో..

